విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 4, అక్టోబరు 2025

ఎస్సీ స్మశానవాటికలకు జంగిలి క్లీనింగ్

విశాలాంధ్ర-కూడేరు: మండలంలోని పలు గ్రామాలలో దళిత కాలనీలకు సంబంధించి స్మశాన వాటికలో కంప చెట్ల తొలగింపు, అలాగే స్మశానానికి వెళ్లే దారులను మట్టి రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా స్మశానవాటికకు రోడ్డు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిని శుభ్రం చేయడంతో పయ్యావుల బ్రదర్స్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకు, పయ్యావుల శ్రీనివాసులకు, రుణపడి ఉంటామని నాగిరెడ్డిపల్లి గ్రామ దళితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హరి, రాజశేఖర్, రవి, వేణు, శ్రీనివాసులు, వెంకటరాముడు, అంకె రామాంజనేయులు పాల్గొన్నారు,

జనగణనలో కులగణన సదస్సును జయప్రదం చేయండి

- హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జన గణనలో కులగణన చేపట్టాలని బీసీ కులాల జనాభా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిం చాలని సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో సదస్సు నిర్వహించనున్న సదస్సుకు సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్య దర్శి కె.రామకృష్ణ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా లోని 8 నియోజకవర్గాల నుండి బి.సి, ఎస్సి, ఎస్టి సంఘాల వక్తలు హాజరవుతున్నట్లు తెలి పారు. ఈ సదస్సు కంటే ముందు జిల్లా వ్యాప్తంగా మండల, నియోజకవర్గాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిం చారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

301 చెరువులకు సాగునీరిచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయండి

అధికారులకు కలెక్టర్ ఆనంద్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: జిల్లాలోని 301 చెరువులకు సాగు నీరు ఇచ్చేందుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లో హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 301 చెరువులను నీటితో నింపాలని, ఆయా గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు పెరగాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ (రిపేర్, రెన్నోవేషన్ అండ్ రెస్టోరేషన్) కింద పూర్తిస్థాయిలో ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేయాలని, దీని కింద జిల్లాలో 301 చెరువులు ఉండగా, 114 చెరువులకు ప్రతిపాదనలు తయారు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 28 పూర్తి అయ్యాయని, మిగిలిన వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్.ఎల్.సి అధికారులతో మైనర్ ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలో ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ఏమైనా భూసేకరణలు అవసరం ఉందా అనేది పరిశీలించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్ పరిధిలో కాలువల వివరాలు, ఆయకట్టు, చెరువుల వివరాలను మ్యాప్ ద్వారా ఆరా తీశారు. ఇప్పటివరకు హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలకు ఎంత నీరు కేటాయించారు, ఎంత నీటిని డ్రా చేశారు, జిల్లా సరిహద్దులో ఎంత నీరు ప్రవహిస్తోంది, ఎన్ని టీఎంసీల నీరు వచ్చింది, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జునుడు, హెచ్.ఎల్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, పీఏబీఆర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డిఈ రాము, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపు వాహనమిత్ర లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ

అనంతలో 9275 మందికి జమకానున్న రూ.13.91 కోట్ల నగదు జమ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చడానికి శ్రీకారం చుట్టింది . ఇందులో భాగంగా శనివారం ఆటో డ్రైవర్ సేవలో పథకము కింద జిల్లాలో 9,275 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రూ.13,91,25,000లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నారు. ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు ఏడాదికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించే ఆటో డ్రైవర్ సేవలో పథకమునకు సంబంధించిన నగదును శనివారం లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేస్తామని జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 1,137 మంది, గుంతకల్ నియోజకవర్గంలో 1,655 మంది, కళ్యాణ దుర్గం నియోజకవర్గంలో 323 మంది, రాప్తాడు నియోజక వర్గంలో 1,752 మంది, రాయదుర్గం నియోజక వర్గంలో 343 మంది, శింగనమల నియోజకవర్గంలో 1,643 మంది, తాడిపత్రి నియోజకవర్గంలో 1,614 మంది, ఉరవకొండ నియోజక వర్గంలో 808 మంది కలిపి జిల్లాలో 9,275 మంది లబ్ధిదారు లకు రూ.13,91,25,000 లు ముఖ్యమంత్రి వారి చేతుల మీదుగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేస్తారన్నారు.

200 టన్నుల చీనీకాయలను ఎగుమతి చేయాలి

వ్యాపారులకు కలెక్టర్ దిశానిర్దేశం

విశాలాంధ్ర-అనంతపురం టౌన్ : అనంతపురం మార్కెట్ యార్డ్ను కలెక్టర్ ఓ.ఆనంద్ శుక్రవారం తనిఖీ చేశారు. మార్కెట్ యార్డ్లో పండ్ల ఈనామ్ కార్యాలయాన్ని సందర్శించి ఈనామ్ ద్వారా జరుగుతున్న చీనీకాయల క్రయ విక్రయాలు, ఉపయోగాల గురించి విచారించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చీనీకాయల వ్యాపారులతో మాట్లాడుతూ చీనికాయల సీజనులో ఒక రోజుకు 1,500 నుండి 2 వేల టన్నులు మార్కెట్ యార్డుకు వస్తాయని తెలుసుకున్నారు. వచ్చే సీజన్లో రైతులు వ్యాపారులతో చర్చలు జరిపి కనీసం 200 టన్నుల చీనికాయలను ఇతర దేశాలకు ఎగుమతి చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మిగిలివున్న కవర్ షెడ్డు భాగాన్ని పూర్తి చేయాలని, పాత గోదాములను కవర్ షెడ్డులుగా మార్చాలని వ్యాపారులు కలెక్టరు దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ మార్కెటింగ్ సెలక్షన్ గ్రేడు సెక్రటరీ పి.రాఘవేంద్ర కుమార్, డిఈ మార్కెటింగ్ పి.రఘునాథ్, సెక్రటరీ గ్రేడు- 2 కె.రూపకుమార్, పండ్ల వ్యాపారస్థులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభల సమాచారాన్ని ముందస్తుగా తెలియజేయండి

సర్పంచ్ సుప్రియకు సీపీఐ నాయకుల వినతి

విశాలాంధ్ర-నార్పల : మండలంలో నిర్వహించే గ్రామ సభ సమాచారాన్ని ముందస్తుగా తెలియజేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక మేజర్ పంచాయతీ గ్రామ సభలో సర్పంచ్ సుప్రియకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ ప్రజలకు ముందస్తుగా దండోరాలు, మైక్ద్వారా ముందస్తు సమాచారం అందజేయలన్నారు. గ్రామసభకు నిర్వహణ ముందు తగిన ప్రచారం చేయాలని, తీసుకున్న నిర్ణయాలపై తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలన్నారు. గ్రామ సభను నిర్వహించి స్థానిక సమస్యలు గుర్తించి పరిష్కరించాలని గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి చాపల రామాంజి, నాగరాజు, నారాయణప్ప, నూరి, సంజీవ రాయుడు, గోపాల కృష్ణయ్య పాల్గొనారు.

జర్నలిస్టు ఆరోగ్యానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆర్థిక సాయం

కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఇటీవల అనారోగ్యానికి గురైన కళ్యాణదుర్గం బిగ్ టీవీ రిపోర్టర్ ఇషాక్ ను ఆసుపత్రిలో చేర్పించి, మెరుగైన చికిత్స చేయించి, ఆరోగ్యం కుదుటుపడేదాక చొరవ తీసుకుని, ఆర్థిక సాయం అందించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకి స్థానిక జర్నలిస్టులు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. మీడియా మిత్రుల పట్ల, వారి ఆరోగ్యం పట్ల ఎమ్మెల్యే చూపిన చొరవ ప్రశంసనీయమని జర్నలిస్టులు కొనియాడారు. వృత్తి ధర్మం కోసం అహర్నిశలు నిస్వార్థంగా సేవలు అందించే జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు. స్థానిక జర్నలిస్టులు ఎమ్మెల్యే సురేంద్రబాబును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్లు కరణం తిప్పేస్వామి, టివి 5 రవి, పూజారి మల్లికార్జున, తిమ్మరాజు, ఇషాక్, హరి, నరసింహులు, రూపేష్, సోము, షఫీ, అస్లామ్, ముభారక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం పిసి ప్యాపిలి గ్రామం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండ పట్టణానికి చెందిన తండ్రి కొడుకు మృతి చెందగా ఇద్దరు కూతుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. దసరా పండగ రోజు వజ్రకరూరు మండలం కడమలకుంట గ్రామంలో ఉన్న సుంకలమ్మ దేవాలయానికి దర్శనం కోసం తండ్రి సుంకన్న తమ కుమారుడు సుదర్శన్, కూతుళ్లు కల్పన,భవాని నలుగురు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో సుంకన్న మరియు ఆయన కుమారుడు సుదర్శన్ అక్కడికక్కడే మృతి చెందారు. కూతుళ్లు కల్పనా, భవాని గాయపడ్డారు. గాయపడిన వారిని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై వజ్రకరూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంగారమ్మ ఆలయానికి విరాళం

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక బంగారమ్మ దేవాలయానికి 33వ వార్డు టీడీపీ ఇన్చార్జి కేఎల్ శ్రీనివాసులు శుక్రవారం రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 21వ తేదీన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సమక్షంలో ఇచ్చిన మాట మేరకు ఈ రోజు బంగారమ్మ దేవాలయం కోసం ఆలయ కమిటీ సభ్యులకు నా సొంత డబ్బులు అందజేశానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ టిడిపి నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా బొంబాయి రమేష్ నాయుడు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రానికి చెందిన వైసీపి సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా నియమితులయ్యారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి, వైసీపీ ముఖ్య నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచిన జగనన్నకు వైసీపీ పార్టీకి మంచి పేరు తేవడమే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా కష్టపడతానని, తనను స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

పేద మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పుట్టినరోజు విజయదశమి సందర్భంగా గురువారం మండలం లోని దర్గా హొన్నూరు గ్రామంలో మాజీ సర్పంచ్ కేశప్ప ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు. పేద మహిళలు కూడా విజయదశమి పండుగ సంతోషంగా జరుపుకోవాలని చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టోర్ డీలర్ ముక్కన్నా, వీఎల్ రామాంజనేయులు, ఆనంద్, సంతోష్, శివరాజ్, విజయ్, రాజప్ప, చెన్నప్ప, నాగరాజు, మహమ్మద్ రఫీ, కుమ్మరి వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో గర్భిణులకు సీమంతం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రాయదుర్గ నియోజకవర్గ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా కేక్కట్ చేసి టీడీపీ నాయకులు మాకసి వెంకటేశు ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 44 మంది గర్భితులకు చీరలు పండ్లు, పూలు ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో లింగమనహోలి కుమార్, పంపన నల్లయ్య, మకాని బసవరాజ్, బోయ నాగ, మోహన్ దీస్, దేవా, సిద్ధపురం రాజు, భాస్కర్ వడ్డే ,మా రే న్న, రామకృష్ణ బాబు. కాసింపీర. పాల్గొన్నారు.

ఆర్డీటీకి ఎఫ్ఆర్సీఏను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఆర్డీటీకి ఎఫ్సీఆర్ ఏను కేంద్రం పునరుద్ధరించాలని కోరుతూ గురువారం అంబేద్కర్ జయంతి రోజు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం ముందు ఆర్డిటి అఖిలపక్ష కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 56 ఏళ్లుగా పేద ప్రజలకు సేవలు అందించిన ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు ఆపడం చాలా బాధాకరమన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజల అభివృద్ధిని కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం తగదు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా నరేంద్ర మోడీతో మాట్లాడి ఆర్డిటికీ ఎఫ్సిఆర్ఏ ను పునరుద్ధరించే విధంగా ఒత్తిడి తేవవాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ నియోజకవర్గ చైర్మన్ గోపాల్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, నియోజకవర్గ అధ్యక్షులు లత్తవరం చంద్రశేఖర్, సిబిటిల అధ్యక్షులు చికలుగురికి మరెన్న, పాల్తూరు ఆనంద రాజు, సిపిఐ నాయకులు చెన్నరాయుడు, శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు సోనియా శినా, అబ్బాసు, సంఘము ఉపాధ్యాయులు బోర్నానిపల్లి ప్రభాకర్, తార్వే నాయక్ ఓబులేసు, బుగ్గయ్య, చంద్రమోహన్, విజయ్ కుమార్ సి.బి.టి విజయ్ కుమార్ మీనుగా రమేష్ బాబు, సుంకన్న ఓంకార్ ప్రసాద్, పరశురాం పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన..

విశాలాంధ్ర-పుట్లూరు : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద శుక్రవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వ్యవసాయం యంత్రాలతో ర్యాలీ, జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఎంపీడీవో శివప్రసాద్ మండల వ్యవసాయ అధికారి కాత్యాయిని పాల్గొన్నారు. మొదటగా వ్యవసాయ కార్యాలయం నుండి పుట్లూరు బస్టాండ్ సర్కిల్ మీదుగా రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివప్రసాద్,ఏవో కాత్యాయిని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది.. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పించడానికి వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ తగ్గించిందని చెప్పారు. వ్యవసాయ పనిముట్లు గొర్రు, గుంటక, మడకలు, రొట్టివేటర్లు, పిల్లర్లు, ట్రాక్టర్లు, ట్రాలీలు తదితర వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించిందని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ రవితేజ, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించండి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-శింగనమల : మండల కేంద్రంలోని ఆత్మా రామాలయంలో శుక్రవారం శింగనమల పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు అనువుగా ఉపయోగకరంగా ఉండే పనులను గుర్తించాలన్నారు. డ్రైనేజీలు, సీసీరోడ్లు, తదితర అభివృద్ధి పనులను గుర్తించి ప్రజలకు తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వరయ్య, టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఏఎస్ఎం తస్లీమా, సచివాలయ పోలీస్ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లో సురేష్, మహేష్, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్, ప్రకాష్, గుర్రప్ప, పాపన్న, పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర-శెట్టూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ప్రజల్లో అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అని ఎంపీడీవో జిలాన్ భాష పేర్కొన్నాడు శుక్రవారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యంతో కలిసి ప్రజలకు నూతన జిఎస్టి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వం వివిధ రకాల జీఎస్టీ పన్నులను తగ్గించింది. ఈ సందర్భంగా లబ్దిదారులు వస్తువులు, యంత్రాలు, వాహనాలు, సామాగ్రి కొన్నప్పుడు తగ్గిన జీఎస్టీ ప్రకారం కొనుగులు చేసుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రఘురామారావు, ఫర్టిలైజర్ యాజమాన్యం హేమారెడ్డి గ్రామ సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో నిండు ఆరోగ్యం

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రతి రోజూ సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్న తెలిపారు. పాలచెర్ల, బోగినేపల్లి గ్రామాల్లో శుక్రవారం పోషణ మాసోత్సవాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల్లో రక్తహీనత నివారణ, పిల్లల సరైన వృద్ధిని పొందాలంటే విటమిన్లతో కూడిన ఆకు కూరలు, కాయగూరలతోపాటు ప్రతి రోజూ ఒక కోడి గుడ్డు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రామేశ్వరి, మంజుల, వరలక్ష్మి, శ్రీదేవి, ఆయాలు పాల్గొన్నారు.

గొంతు కోసుకున్న వ్యక్తి..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గురువారం పాల్తూరుకు వెళ్లే రహదారి వద్ద పొలంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అక్కడ గమనించిన కొంతమంది వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి శేఖర్ను అక్కడి నుంచి రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నర్రా కేశన్న సొంత వాహనంలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్య విద్య కోసం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: వైద్య విద్య కోసం ఆర్థిక సహాయం అందించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని లయన్స్ క్లబ్ కార్యాలయం వద్ద మహిళా లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ చదువుతున్న అంకిరెడ్డి పల్లె బాలకృష్ణ, రోశమ్మ దంపతుల కూతురు కళ్యాణికి కాలేజీ ఫీజు కోసం 25వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీలు నారాయణస్వామి, లక్ష్మి, లయన్స్ క్లబ్ సభ్యులు యన్. రమేశ్ నాథ రెడ్డి, మైనుద్దీన్, మహమ్మద్ రఫీ, అనురాధ తదితరులు హాజరయ్యారు.

ఉపాధి పనుల గుర్తింపుపై గ్రామసభలు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనుల గుర్తింపుపై గ్రామ సభలు శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో పోలేరయ్య మాట్లాడుతూ ముద్దలాపురం, అరవకూరు, కలగళ్ల, మరుట్ల, కమ్మూరు, గోటుకూరు, గ్రామ పంచాయతీలలో ప్లానింగ్ ప్రాసెస్ ఎఫ్వై 2026-27 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టడం పనుల గుర్తింపు ప్రణాళిక ప్రక్రియపై గ్రామ సభలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏపీఓ పోలేరయ్య,ఈసీ రాజష్ కుమార్, గ్రామపంచాయతీల సాంకేతిక సహాయకులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కనుల పండువగా అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-పామిడి : పామిడి ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత వాసవి కన్యకా పరమేశ్వరిదేవి దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం అర్ధరాత్రి వరకు పట్టణ పురవీధులలో కనివిని ఎరుగని రీతిలో అమ్మవారిని రథ పల్లకిపై మంగళ వాయిద్యాలు, కేరళ డ్రమ్స్ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చెట్టేపల్లి కళాకారులచే చెక్కభజనలు, యువకుల నృత్యాలు, భారీ బాణాసంచా కేరింతల నడుమ ఊరేగింపు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర ఉపాధ్యక్షులు నల్లయ్య, వాసవి మాత మాతృ మండలి రాజేశ్వరి, దేవి తదితర కుల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

కనేకల్లో ఆయుధ పూజ

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ శ్రీ స్వయంబేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో విజయదశమి సందర్భంగా వీహెచ్పీ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ చెడు మీద మంచి యుద్ధం చేయడమే దశరా ఉద్దేశమని.. ఇది ధర్మరక్షణకు సంకేతమని, శక్తి-భక్తి-భద్రతల సమన్వయానికి ప్రతీక అని పేర్కొన్నారు. శక్తి ఆరాధన ద్వారా సమాజంలో ధైర్యం, శాంతి, శక్తి లభిస్తాయని, దేశం మరియు ధర్మాన్ని కాపాడడానికి శక్తి అత్యంత అవసరమని అన్నారు. అందుకే మన సనాతన ధర్మంలో పూర్వీకులు ఆయుధ పూజను ఆచరిస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్ ప్రఖండ అధ్యక్షులు డోన్. రవిచంద్ర, బజరంగ్ దళ్ సహజ సమ్యోజక్ కరణం వరుణ్, వై.టి. రాజశేఖర్ రెడ్డి, కార్యకర్తలు దేవేంద్రం, జయసింహ, బి.వెంకటేష్, కురువ మల్లికార్జున, జె. వైభవ్ దత్తు, బి.సుధాకర్, విగ్నేష్, సుజిత్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 4, అక్టోబరు 2025

జిల్లాకు 2 రాష్ట్ర స్థాయి 47 జిల్లా స్థాయి అవార్డులు

కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి 2 రాష్ట్రస్థాయి, 47 జిల్లా స్థాయి అవార్డులు దక్కాయని కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, అంతకుముందు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఎప్పుడు కూడా గ్రామాలలో స్వచ్ఛత, పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని చెప్పేవారన్నారు. ఆయన అడుగుజాడల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు వచ్చాయని, స్వచ్ఛ ఇండస్ట్రీస్‌లో భాగంగా కియో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు బెస్ట్ స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్ గా కదిరి మండలానికి చెందిన గురువు పల్లి ఎస్. దొడ్డప్పకు దక్కయన్నారు. వీరు రాష్ట్రస్థాయిలో ఈనెల 6న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా అవార్డు అందు కుంటారన్నారు. జిల్లా స్థాయిలో కూడా 47 మందికి జిల్లా మంత్రుల చేతుల మీదుగా అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ గ్రామం, స్వచ్ఛ మున్సిపాలిటీ, గ్రీన్ అంబాసిడర్స్, బెస్ట్ కార్యాలయం, బెస్ట్ స్కూలు, సంబంధించి ఈ అవార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుండి చెత్త సేకరణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి ప్రజలలో అవగాహన పెంపొందించుకోవడానికి కృషి చేయాలన్నారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా కలెక్టర్ స్థానిక పరేడ్ గ్రౌండ్ వద్ద వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. సామాజిక వన విభాగం వద్ద 15 లక్షల మొక్కలు ఉన్నాయన్నారు. వాటిలో పండ్లను ఇచ్చే మొక్కలు, ఔషధ మొక్కలు, వివిధ రకాల మొక్కలు ఉన్నాయన్నారు. వీటిని ప్రజలు తీసుకెళ్లి ఈ వర్షాకాలంలో వాటిని నాటి పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, అటవీ శాఖ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీ షీటర్లలో మార్పు రావాలి..

నేర ప్రవృత్తికి స్వస్తి పలకండి : డీఎస్పీ హేమంత్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం/తాడిమర్రి: నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో నడుచుకోవాలని రౌడీషీటర్లకు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు. తాడిమర్రిలో సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు వంటి వాటిపై గ్రామ సభ నిర్వహించారు.అదేవిధంగా రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిగా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో మెలగాలని, నడుచుకోవాలని సూచించారు. నేరాలు నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారని అందులో భాగంగా ప్రజల కూడా మీ మీ గ్రామాలలో ఎక్కడైనా ఏ సమస్యలు ఉన్న ,అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ గ్రామ సభలో సీఐ ఎస్ఐ ,పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా బెస్త శ్రీనివాసులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్లో బెస్త సంక్షేమాన్ని అభివృద్ధి చేసుకొనుటలో భాగంగా నామినేటెడ్ పదవుల భర్తీలో ధర్మవరం పట్టణంలోని బెస్త శ్రీనివాసులు (జనసేన పార్టీ)ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్త సంక్షేమ అభివృద్ధికి తాను నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు.

రిటైర్డ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహించి, మున్సిపాలిటీ అభివృద్ధికి, తన తోటి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందించి, ఎన్నో సంవత్సరాలుగా ధర్మవరం మున్సిపాలిటీలో బిల్ కలెక్టర్‌గా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించి రిటైర్డ్ కావడం జరిగింది. అనుకోకుండా ఆకస్మిక మరణం పొందారు. తన తోటి మిత్రులు , శ్రేయోభిలాషులు, మున్సిపల్ అధికారులు, అది తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వీరి మరణం తీరని లోటు అని తెలిపారు.

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ మంజూరు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద సేవ్ ఆర్‌డీటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంస్థకు వెంటనే ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ అనుమతి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. సేవ్ ఆర్డిటి పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ ఆదిశేషులు , జిల్లా కో కన్వీనర్ సాకే వినయ్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఆర్.డి.టి. సేవలు నిలిచిపోవడం అనేది ప్రజల పట్ల తీవ్రమైన అన్యాయం అవుతుంది అని తెలిపారు. గాంధీ ఆత్మకు నిజమైన నివాళి అంటే సేవా సంస్థలను పరిరక్షించడం అని తెలిపారు.కాబట్టి కేంద్ర ప్రభుత్వం, గృహ మంత్రిత్వ శాఖ తక్షణ చర్యలు తీసుకుని ఆర్.డి.టి.కి అనుమతి మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సేవ్ ఆర్డిటి కమిటీ సభ్యులు మంజుల నరేంద్ర, మల్లెపూగుల మల్లి శ్రీనివాసులు, సాకే సోము, హరి కృష్ణ రెడ్డి, బాషా,రాజశేఖర్, రేగాటిపల్లి నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏనుముల పెద్దన్న, యుగంధర్, పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయండి : డీఈఓ

విశాలాంధ్ర-హిందూపురం : మెగా డీఎస్సీ 2025. ఎన్నిక కాబడిన ఉపాధ్యాయులకు ఇండక్షన్ ట్రైనింగ్ 8 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి. జి. క్రిష్టప్ప ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో కష్టనష్టాలు అనుభవించి ఎంతో లక్షల మందితో పోటీపడి ఈ మంచి అవకాశాన్ని ఉపాధ్యాయులుగా అవకాశం పొందినారు. మిమ్మలను ఎక్కడికి కేటాయించిన మారుమూల ప్రాంతమైన, హై స్కూల్ అయినా, యూపీ స్కూల్ అయినా, ప్రైమరీ స్కూల్ అయినా కూడా క్షేత్రస్థాయికి దిగి విద్యార్థులకు బోధించాలని, ఉపాధ్యాయుడు ఎప్పుడూ నిత్యం విద్యార్థి అని తెలిపారు... సీఎంఓ మాలిక్ ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మి సూచనలు అందజేశారు. శేషాచలం ఎస్‌బీజీఎస్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు, స్టేట్ రిసోర్స్ పర్సన్ బాలాజీ నాయక్ నర్సిరెడ్డి శేఖర్ బాబు రామాంజనేయులు.. 179 మంది శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు హాజరయ్యారు.

లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీ సేవలు మరువలేనివి

- అహింసా వాద సిద్ధాంతంతో స్వాతంత్రం తెచ్చిన మహనీయులు
- పలువురు ఘన నివాళులు

విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ ధర్మవరం పట్టణ కార్యాలయంలో భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర కోసం అహింసావాద సిద్ధాంతంతో, దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో మహాత్మగాంధీ చేసిన పోరాటాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలకు వివరించారు. అదేవిధంగా జై జవాన్ జై కిసాన్ నినాదంతో లాల్ బహదూర్ శాస్త్రి ఈ దేశంలో రైతులకు, జవాన్లకు ఇచ్చిన ప్రాధాన్యతను బిజెపి నాయకులు కార్యకర్తలకు తెలియచేశారు. ఇలాంటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, నాగభూషణ, మల్లికార్జున, ఓంప్రకాష్, మహేష్, చెన్నా ఆదినారాయణ, నబి రసూల్ రవికుమార్, రమేష్, రాధమ్మ, గంగులమ్మ, మంజుల భాయ్, విజయలక్ష్మి, చరణ్, రాజారెడ్డి, బండ్లపల్లి రాజ, ప్రదీప్, ఈశ్వర్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ నేరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై సమావేశాన్ని అడ్మినిస్ట్రేటివ్ అధికారి కతిజున్ కుబ్రా నిర్వహించారు. ఖతిజున్ ఖుబ్రా మాట్లాడుతూ సమాజంలో భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణ వలన ఆడ శిశువుల జననాల రేటు గణనీయంగా పడిపోతున్నదని దీనిని నివారించుటకు ప్రభుత్వం వారు పీసీ.. పిఎన్‌డిటి యాక్ట్ 1994 ని తెచ్చారని తెలిపారు. ఈ చట్టం మేరకు లింగ నిర్ధారణ నేరమని, డివిజన్ పరిధిలో లింగ నిర్ధారణ చేసినట్లు ఫిర్యాదులు అందితే అలా లింగ నిర్ధారణ చేసిన సదరు ఆసుపత్రులు/ స్కానింగ్ సెంటర్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోనబడునని వారు హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఈ విషయమై ఆకస్మిక తనిఖీలు నిర్వహించవలెనని తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలో గల వైద్య శాఖ అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, తహశీల్దార్లు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపును సద్వినియోగం చేసుకోండి..

ప్రజలకు అవగాహన కల్పించిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర-ధర్మవరం : ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అని తగ్గింపు చేయడం పట్ల, ఇందులో భాగంగా మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు టిడిపి ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో 25వ వార్డులో వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ఎలక్ట్రికల్ వస్తువులు డాక్టర్ పరికరాలపై ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని, కొనుగోలు చేసేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. అంతేకాకుండా జీఎస్టీ శాతం ప్రకారమే వ్యాపారులు అమ్మకాలు జరపాలని తెలిపారు. ప్రభుత్వం జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనివల్ల చిన్న చిన్న వ్యాపారులకు ఎంతో లాభం చేకూరుతుందని తెలిపారు. వస్తువులు కూడా చౌకగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ విజయభాస్కర్, టీడీపీ నాయకులు చీమల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొత్తచెరువు: విద్యా శాఖలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ,జేఏసీ నాయకులు వరప్రసాద్, భాస్కర్ ,ఓబులేసు, ముకుంద రెడ్డి, తెలిపారు. ఈనెల 12వ తేదీ ఉద్యోగుల దశాబ్దాల ఐక్యత భవిష్యత్తుపై పోరాట సభ విజయవాడలో నిర్వహించడం జరుగుతున్నందున. తమ కార్యాలయం వద్ద పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 విభాగాలలో జిల్లా కార్యాలయాల్లో అన్ని పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్లుగాను ఫిజియోథెరపిస్టులుగాను పని చేస్తున్నారు. ఎన్నో సంవత్సరం నుండి పనిచేస్తున్న తమని ప్రభుత్వం పర్మనెంట్ చేయలేదన్నారు సమగ్ర శిక్షణాల్లో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని ఉద్యోగులకు హెచ్ఆర్‌పి అమలు చేయాలని మినిమం టైం స్కేల్ హెచ్ ఆర్‌పి, డీఏ, వేతనాలను సామాజిక భద్రత పథకాలు ఈపీఎఫ్, ఈఎస్ఐ, అమలు చేయాలని పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని. మరణించిన ఉద్యోగుల కుటుంబాలను కారుణ్య నియామకాలతో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, రామ్మోహన్ రెడ్డి, హేమలత, భాస్కర్‌రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివిధ అలంకరణల్లో అమ్మవారు



విశాలాంధ్ర-ధర్మవరం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో అమ్మవారు ఆయా రోజులవారీగా భక్తులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. 10వ రోజు పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో స్వామి వారు గ్రామోత్సవ అలంకరణలో దర్శనమిచ్చారు. దాతలుగా జగ్గా వంశీయుల కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు పాల్గొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు విజయ దుర్గా దేవి అలంకరణలోలో దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వెంకటేశులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు విజయేశ్వరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు సుదర్శనాచార్యులు విశేష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్త జాన బోధ సభా ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు మహిళా మండలి పాల్గొన్నారు. పుట్టపర్తి రోడ్డులో గల శ్రీ త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారు శ్రీ రాజా రాజేశ్వరి దేవి అలంకరణలో అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు అన్ని ఏర్పాట్లను విజయవంతంగా కొనసాగించారు. గాంధీ నగర్‌లో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు శ్రీ చౌడేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉయ్యాలో శివ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్ నగర్లో గల శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

విరాళం అందజేసిన వైసీపీ బీసీసెల్ ఉపాధ్యక్షుడు

విశాలాంధ్ర-రొళ్ల : రోళ్ళ మండలం జీరిగేపల్లి దేవస్థానం అభివృద్ధికి 10,0001 విరాళాన్ని శుక్రవారం వైసిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు అందించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న అమ్మాజీ జాతరలో పాల్గొన్న ఆయన దేవస్థానం అభివృద్ధిక విరాళం అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారు హలకూరు కాంతరాజును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు హలుకూరు కాంతరాజు అభిమానులు గుడిబండ మండల కన్వీనర్ డి.ఎల్. యంజారే గౌడ్, డొక్కలపల్లి సర్పంచ్ నటరాజు, రామక్రిష్ణ రెడ్డి, కోడిపల్లి కామరాజు, అవినకుంట రంగనాథ్, రామనహల్లి మంజు, బంద్రెపల్లె జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణం లోని గోరంట్ల - 6,7 మార్కెట్ వీధి అంగన్వాడి సెంటర్ల లో సోమందేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్- పోషణ వేడుక నిర్వహించారు, సూపర్వైజర్ మాట్లాడుతూ కుటుంబ ఆరోగ్యం, పోషణ, తల్లి-శిశు సంరక్షణలో పురుషులు కూడా సమానంగా పాల్గొనాలని తెలియజేశారు, పోషణ ఛాంపియన్లుగా పురుషులను గుర్తించి కుటుంబం/ సమాజంలో పోషకాహారం పై పురుషులలో చైతన్యం తీసుకురావాలని ప్రతినెల నిర్వహించే సిబిఈ కార్యక్రమాలలో పురుషులు కూడా పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు, పురుషులు కూడా మహిళలతో పాటు కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్‌లో పాల్గొని సూచనలు ఇవ్వవచ్చని పురుషులకు తెలియజేశారు, తండ్రి పాత్ర - గర్భిణులు, చిన్నారులకు సమయానికి సరైన ఆహారం, విశ్రాంతి అందేలా చూసుకోవడం, సమాజంలో మాదిరి(మోడల్ పర్సన్) వ్యక్తులు - మంచి ఆచరణలు పాటించే పురుషులను ఇతరులకు ఆదర్శంగా పరిచయం చేయడం, ఆరోగ్యకర జీవనశైలి ప్రోత్సాహం వ్యాయామం, పోషకాహారం, శుభ్రత వంటి అలవాట్లను కుటుంబం మొత్తంలో పురుషులు ప్రోత్సహించాలన్నారు,

ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-అమరాపురం : రొల్ల మండలం జీరిగేపల్లిలో నెలకొన్న అమ్మాజీ మాత దేవాలయ అభివృద్ధికి వైకాపా రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతా రాజు శుక్రవారం లక్ష రూపాయల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందించారు. దీంతో కాంత రాజుకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో కప్పి పూలమాలలతో సన్మానించారు. గుడిబండ వైసీపీ మండల కన్వీనర్ ఎంజారే గౌడ్, డొక్కలపల్లి సర్పంచ్ నటరాజ్, రామకృష్ణారెడ్డి, కోడిపల్లి కామరాజు, ఆవిని కుంట రంగనాథ్, రామనపల్లి మంజు, భద్ర పల్లి జగన్, మహేష్ పాల్గొన్నారు.

మిత్రుడి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-బుక్కపట్నం : పదవ తరగతి వరకు తమతో చదివి మృతి చెందిన మిత్రుని మర్చిపోకుండా మిత్రుడు కుమార్తె వివాహానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేసి తమ స్నేహభావాన్ని చాటుకున్నారు 10వ తరగతి విద్యార్థులు. బుక్కపట్నం మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 1999వ బ్యాచ్ చెందిన పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం మండల కేంద్రానికి చెందిన తమ మిత్రుడు షంషీర్ చనిపోయినప్పటికీ, మిత్రుడు జ్ఞాపకాలు మరవకుండా, అతని కుమార్తె వివాహానికి అండగా నిలబడి 70000 నగదు, పట్టుచీర ఇతర సామగ్రిని అందించి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. తమ మిత్రుడు చనిపోయినప్పటికీ ఆ కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రావణ్‌కుమార్, చంద్ర, నారాయణ స్వామి, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-ధర్మవరం : దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో అమ్మవారు ఆయా రోజులవారీగా భక్తులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. సాలే వీధిలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు పెద్దమ్మ తల్లి అలంకరణలో దర్శనమిచ్చారు. అదేవిధంగా సాలే వీధిలోని అంబా భవాని దేవాలయంలో అమ్మవారు స్వర్ణ కవచ అలంకరణలో దర్శనమిచ్చారు. పుట్లమ్మ గుడిలో వెండి కవచ అలంకరణ అలంకరణలో దర్శనమిచ్చారు. శివానగర్, కేశవ్ నగర్ జగన్మాత విజయ చౌడేశ్వరిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు టీచర్స్ కాలనీలో చౌడేశ్వరి దేవి అమ్మవారు విజయ దుర్గా దేవి అలంకరణలో శివానగర్లో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అభయ చౌడేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఉత్సవాలు ముగింపున ఆలయాలు భక్తాదులతో కిటకిటలాడాయి. .

జిల్లాస్థాయి కబడ్డీ విజేత బుక్కపట్నం

విశాలాంధ్ర-బుక్కపట్నం : మండల కేంద్రంలో పల్లె ఉమా జ్ఞాపకార్థం మన పండుగ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీలలో జిల్లాస్థాయిలో దాదాపు 24 టీములు పాల్గొనగా విజేతగా బుక్కపట్నం జట్టు నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్ పోటీలలో బుక్కపట్నం, కుంటిమద్ది జట్లు తలపడగా హెరాహెరీగా సాగిన మ్యాచ్లో సాగిన మ్యాచ్లో బుక్కపట్నం జట్టు విజేతగా నిలిచింది. బుక్కపట్నం జట్టుకు మొదటి బహుమతిగా రూ.20వేల నగదు, ట్రోఫీ, రెండవ బహుమతిగా కుంటిమద్ది జట్టుకు రూ.15వేల నగదు ట్రోఫీని దాతల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు జగదీష్, సంతోష్, సాయి, అంజి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అమరాపురం: మండలంలోని ఉదుగురు గ్రామపంచాయతీ రోడ్డులో ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు కాచి కుంట గ్రామానికి చెందిన హనుమంతరాయపగా గుర్తించారు. హనుమంత రాయప్ప తన పొలంలో కూలీలకు భోజనాలు తేవడానికి అమరాపురానికి వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా ఉదుగురు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేసుకున్నట్లు అమరాపురం పోలీసులు తెలిపారు.

నందిని మిల్క్ డైరీ ప్రారంభం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని తెలుగు తల్లి సర్కిల్ వద్ద తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దండు ఈశ్వర ప్రసాద్ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన నందిని మిల్క్ డైరీ ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్యఅతిథిగా పాల్గొని కూటమి నాయకులతో కలసి ప్రారంభించారు వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మంత్రి సవిత రిబ్బన్ కట్ చేసి డైరీని ప్రారంభించి, మిల్క్ డైరీలో తీపి పదార్థాలను తనవంతుని కొని వ్యాపారాన్ని ప్రారంభించారు, మంత్రి మాట్లాడుతూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు శుభవార్త

విశాలాంధ్ర-ముదిగుబ్బ : జీఎస్టీని 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం హర్షణీయమని ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. ముక్తాపురం పంచాయతీలో రైతులతో సమావేశమై మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో రైతులకు తోడ్పడేలా ఈ నిర్ణయం తీసుకున్నారని.. ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, ఆధునిక పరికరాలు ధరలు తగ్గి రైతులకు, ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు దివాకర్, రవీంద్ర, కూటమి నాయకులు ముక్తాపురం సర్పంచ్ జాస్తి చంద్ర మోహన, కూటమి నాయకులు గడ్డం మోహన, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

తగ్గిన జీఎస్టీని వ్యాపారులు అమలు చేయాలి

విశాలాంధ్ర-నల్లమాడ : స్థానిక బస్టాండ్ కూడలిలో శుక్రవారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపునకు మద్దతుగా పలుశాఖల అధికారులు, టీడిపి నాయకులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. జీఎస్టీ ధరలు తగ్గాయని నిత్యావసర వస్తువులు జీఎస్టీకి లోబడి వ్యాపారులు వ్యాపారాలు చేయాలని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 20 నుంచి అమలులోకి వచ్చిందని దీంతో జీఎస్టీ రేట్లు తగ్గించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దాదాసాహెబ్, దస్తగిరి, నరేష్ సర్పంచ్ భారతి, మండల కన్వీనర్ మైలే శంకర, బుట్టి నాగభూషణం నాయుడు, గడ్డం రమణారెడ్డి, మంజూరెడ్డి, నితీష్‌కుమార్ అమర్నాథ్, హనుమంత రెడ్డి, కేశవరెడ్డి, జి.దామోదర్, ఎం.నరసింహులు, పూల రామయ్య, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

విశాలాంధ్ర-నంబులపూలకుంట : దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని తహసీల్దార్ దేవేంద్ర నాయక్ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చూపిన అహింసా మార్గం, సత్యం, సర్వోదయ సిద్ధాంతాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ త్యాగం, అహింసా సిద్ధాంతం ఎప్పటికీ మరువరానిదన్నారు. ఆర్ఐ శ్రీధర్, వీఆర్వో రఘు, రమేష్ బాపూజీకి నివాళులు అర్పించారు.

ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ...

విశాలాంధ్ర-చిలమత్తూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ను శుక్రవారం ఎన్టీఆర్ వైద్యసేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు, కాన్పుల గది,104 వాహనంను పరిశీలించారు. ప్రస్తుతం వైద్యులు సమ్మె చేస్తున్న సందర్భంగా ఓపి సేవలు సక్రమంగా అమలు అయ్యేలా తగినచర్యలు తీసుకోవాలని సిహెచ్ఓ జయచంద్ర కుమార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు లీలావతి,కవిత 104 డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రొళ్ల : మండలంలోని హెూట్టేబెట్ట, రొళ్ల గ్రామ సచివాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన పనుల గురించి ప్రజలకు గ్రామ సభ నిర్వహించారు. సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు సద్వినియోగం చేసుకొని గ్రామాలలో వలస కూలీలను నివారించారని కోరారు అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఈరన్న ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, యువ నాయకులు యోగానంద్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర బాలరాజు, రవికుమాం పాల్గొన్నారు.

'ఆటో డ్రైవర్ సేవలో' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని ఆటో డ్రైవర్ సేవలో పథకానికి ఎంపికైన 41 మంది లబ్ధిదారులు ఉదయం 9:30 నిమిషాలకుమడకశిర పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించే ఆటో డ్రైవర్ సేవలు కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో కేశవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ముఖ్య అతిథిగా హాజరవుతారని.. ఎంపికైన 41 మంది ఆటో డ్రైవర్లు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొనాలని కోరారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 4, అక్టోబరు 2025

దర్గా నిర్మాణానికి చాబాల సర్పంచ్ రూ.25 వేల విరాళం

విశాలాంధ్ర-ఉరవకొండ : వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పునర్నిర్మిస్తున్న వన్నూరు స్వామి దర్గాకు గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ శుక్రవారం రూ. 25,116 విరాళాన్ని దర్గా కమిటీ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ దర్గా వన్నూరు స్వామి పునర్నిర్మాణానికి తనవంతు సహాయం అందించానని ప్రతిఒక్కరు గ్రామంలో పునర్నిర్మాణానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు శివలింగప్ప ధనంజయ గ్రామ పెద్దలు నారాయణప్ప, విజయ్ మోహన్, సాకే పుల్లయ్య, మహిపతి, ఎర్రి స్వామి ఓబులేసు, భాస్కర్, సూపి కరీం పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయల చెరువు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పర వీధిలో విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి పేర్కొన్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకుమలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్ ,చికెన్ గునియా,విష జ్వరాలపై అవగాహన కల్పించారు.గ్రామాల నుండి ప్రజలకు రక్తపూతలను తప్పక పరీక్షించాలన్నారు. జిల్లా మలేరియా అధికారి కార్యాలయమునకు క్రాస్ చెక్ స్లైడ్స్ తప్పక పంపాలన్నారు. ఆరోగ్య కేంద్రానికి జ్వరము అని వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్ మేల్ హెల్త్ అసిస్టెంట్ మొయినుద్దీన్ ఆశా కార్యకర్త ఆశ బి పాల్గొన్నారు.

వైభవంగా రుక్మిణి పాండురంగస్వామికి ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో వెలసిన రుక్మిణీ పాండురంగస్వామి దేవాలయంలో శుక్రవారం ఏకాదశి పూజలు విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, అష్టోత్తర జరిపించిన అనంతరం విశేష పుష్పాలకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో శ్రీవారి పల్లకి సేవ నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి వేలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొంతమంది భక్తులు తులసీ మాలాధారణ వేసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లో శ్రీపాండురంగస్వామి, వెంకటేశ్వరస్వామి, సత్యనారాయణ ఆలయాల్లో ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు..

మహిళకు కుట్టు మిషన్ పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్త చెరువులోనే విజయనగర కాలనీకి చెందిన. తాజు నిషాకు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, కుట్టు మిషన్‌ను అందజేశారు. కిత్మాత్ ఏ కల్క చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు శామీర్, దృష్టికి రావడంతో. ఆమె స్థితిగతులు తెలుసుకొని ఆమెకు ఆయన ద్వారా అందజేశారు. ఆమె పిల్లలను చదివించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నం దున ఈ మిషన్‌ను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అలీ, హన్ను, జావేద్, పాల్గొన్నారు.

వారాంతపు సంతవేలం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని ఉద్దేహళ్ గ్రామంలో శనివారం కాయగూరలు వారంతపు సంత వేలంపాట సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శివన్న శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొన్నవారు ముందుగా 5000 రూపాయలు చెల్లించి వేలంపాట పాడవచ్చన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన

విశాలాంధ్ర-యాడికి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గింపుపై శుక్రవారం అధికారులు, నాయకులు, చేనేత కార్మికులు సూపర్ జీఎస్టీ సూపర్ తగ్గింపుపై ప్రధాన కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం మానవహారంగా ఏర్పడి కరపత్రాలను విడుదల చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు. అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి సమావేశ భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సేల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ సోనియా తార డిప్యూటీ ఎంపీడీవో శశికళ మాట్లాడుతూ నాలుగు స్లాబులను రెండు స్లాబులుగా మార్చి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు దాదాపుగా 7000 కోట్లు ఆదా అవుతుందని కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు మేలు జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు తాండ్ర విక్రమ్, ఆదిత్య పవన్, మైనారిటీ నాయకులు మహమ్మద్ పాల్గొన్నారు.

ఘనంగా విజయదశమి పండుగ

విశాలాంధ్ర-ఉరవకొండ: విజయదశమి పర్వదిన వేడుకలు ఉరవకొండ మండలంలో ఘనంగా జరిగాయి. విజయదశమి సందర్భంగా పట్టణంలోని దేవాలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. భక్తుల రద్దీతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. సాయంత్రం పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో ఉన్న శమీ వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలం నుండి కర్ణాటకకు అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని బొమ్మనహాళ్ ఎస్సై నబి రసూల్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కురువల్లి గ్రామ శివారులో రాబడిన సమాచారంపై అక్రమంగా ఇసుకను గుర్తు తెలియని వ్యక్తులు నిల్వ ఉంచారన్న సమాచారంపై బొమ్మనహల్ తాహసిల్దార్ మునివేలు, ఎస్సై నబీ ర సూల్, సిబ్బందితో వెళ్లి గ్రామ సమీపాన అక్రమంగా నిల్వ ఉంచిన 25 ట్రాక్టర్లు ఇసుకను సీజ్ చేసి తాహసిల్దార్ మునివేలు పంచనామా పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు గృహ ఉపయోగ నిమిత్తం ఎవరికైనా అవసరమైతే తాహసిల్దార్ పరిమిషన్ తీసుకుని ఉచితంగా ఇసుకను రవాణా చేసుకోవచ్చన్నారు.

7న 'ఛలో విజయవాడ' జయప్రదం చేయండి

- నగర ఫ్యాప్టో

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఇప్పటికీ నేరవేరకపోవడంతో రాష్ట్ర ఫ్యాప్టో అక్టోబర్ 7 వ తేదీన విజయవాడలో జరుప తలపెట్టిన "చలో విజయవాడ" ఫ్యాప్టో పోరుబాట కార్యక్రమం. విజయవంతం చేయాలని అదేవిధంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని అనంతపురం నగర ఫ్యాప్టో సన్నాహక సమావేశానికి హాజరై నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఫ్యాటో నగరశాఖ ఆధ్వర్యంలో ఫ్యాప్టో పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ, పాంప్లెట్స్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఫ్యాప్టో పోస్టర్లు- కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఫ్యాప్టో నగర సంఘాల నాయకులు రామాంజనేయులు, శ్రీనివాసులు, ఫణిభూషణ్, ఓబులేసు, నారాయణ నాయక్, తులసి రెడ్డి, రామాంజనేయులు, నాగభూషణ్ నాయుడు, జనార్ధన్,ఆదిశేషు,హుస్సేన్ ఖాన్,భాగ్యరాజు, ఆదినారాయణ మాట్లాడుతూ పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో 72, 73, 74 జీవోలు అమలు చేయాలి,పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలి,కేంద్ర మెమో నెంబర్ 57 ను అమలుపరుస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ పునరుద్ధరించాలి, సిపిఎస్ రద్దు చేయాలి,ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించాలి,12వ వేతన సవరణ సంఘాన్ని నియమించి వెంటనే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి, పెండింగ్‌లో ఉన్న డిఏలు తదితర డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 7వ తేదీ విజయవాడ నగరంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర ధర్నా తరువాత కూడా ప్రభుత్వం దిగి రాకపోతే, సమస్యలు పరిష్కరించకపోతే, ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యసాయి జయంతిని ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దాం

- కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర పుట్టపర్తి : సత్యసాయి జయంతి వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ కోరారు. శుక్రవారం శతజయంతి ఉత్సవాలకు ముందస్తు ప్రణాళికలను కలెక్టర్‌తో పాటు, ఎస్పీ సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, ఇతర అధికారులు పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. జయంతి వేడుకలలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అధికారులందరూ సంయుక్తంగా పని చేయాలని కలెక్టర్‌తో పాటు ఎస్పీ సతీష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్, ఎస్పీ, మాజీ మంత్రితో పాటు అధికారులు ప్రశాంతి నిలయంలోని వెస్ట్‌గేటు వద్ద ప్రముఖులు, విదేశీ భక్తులకు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా వేర్వేరుగా దారులు ఏర్పాటు చేయాలని అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అనంతరం వడ్డీ వంక వద్ద ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్కు వద్ద హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఎత్తు పల్లాలు ఉన్న ప్రదేశాలను చదును చేయించాల్సిన అవసరం ఉందన్నారు. సత్యసాయి ఎయిర్‌పోర్టును సందర్శించి ప్రముఖులు, వీవీఐపీలు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో పరిశీలించారు. ప్రశాంతి నిలయంలోని శ్రీనివాస అతిథి గృహం, ప్రైమరీ స్కూల్, ఈశ్వరమ్మ హైస్కూల్ తదితర ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. పట్టణంలో పార్కింగ్ స్థలాలను రవాణా సౌకర్యాలకు సంబంధించిన వాహనాలు నిలుపు ప్రదేశాలు, తాగునీరు, పారిశుద్ధ్యం ముందస్తుగా ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ విజయ్‌కుమార్, డీఆర్‌డీఏ పిడి నరసయ్య, సత్యసాయి ట్రస్టు సభ్యులు చలం, తహసిల్దార్ కళ్యాణ్, మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్, టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని పాండురంగ నగర్‌లో ఆర్యవైశ్య మారుతి యోగా మందిరంలో అంబేద్కర్ నగర్ బాగ్ స్వయం సేవకులు శతజయంతి ఉత్సవాలు రాష్ట్రీయ స్వయంసేవ సంఘం నూరు సంవత్సరాలు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ భూపాలం విజయబాబు అసిస్టెంట్ డెంటల్ సర్జన్ పాల్గొన్నారు. ముఖ్య వక్తగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘం సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం 1925లో స్థాపించబడినప్పటి నుండి, దేశాన్ని ఒక కుటుంబంగా భావించి, వసుధైవ కుటుంబకం అనే భావనను ఆచరణలోకి తీసుకువచ్చిందని, సమాజంలో కులమత భేదాలు తొలగించి దేశభక్తి, క్రమశిక్షణ, సేవా స్ఫూర్తిని పెంచడమే సంఘం ప్రధాన లక్ష్యం అన్నారు. మనమందరం చూసినట్లే, సహజ విపత్తులు వచ్చినా, సమాజంలో కష్ట సమయంలోనైనా, ముందుగా సహాయానికి చేరుకునేది సంఘం సేవా దళమని, భూకంపాలు, వరదలు, మహమ్మారులు ఇలా ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్వయంసేవకులు ప్రత్యక్షమవుతారారవని, వారి కృషి నిశ్శబ్దం, స్వార్థరహితం, నిస్వార్థమైనదన్నారు. మన దేశానికి గత 100 సంవత్సరాల్లో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయని, విభజన, యుద్ధాలు, ఉగ్రవాదం, అంతర్గత సమస్యలున్నప్పటికీ, ప్రతిసారీ సంఘం తనదైన పాత్రను నిబద్ధతతో పోషించిందని, ఈ శతాబ్ద ప్రస్థానం మనకు ఒక సందేశాన్ని ఇస్తోందని, దేశాన్ని కాపాడటమే కాదు, సమాజాన్ని నిర్మించడం కూడా మన బాధ్యతని, ఈ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా స్వయం సేవకులు అందరూ పంచ పరివర్తన అనే భావన సమాజానికి కలిగించాలని కోరారు. పంచ పరివర్తన అంటే సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ స్వావలంబన, పౌర విధులు, కుటుంబ ప్రబోధన ఈ ఐదు పర్వతాలు సమాజంలో తీసుకువచ్చేందుకు స్వయం సేవకులందరూ ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండురంగ నగర్, కంసల్ పేట, బిటి కాంపౌండ్, బస్తీ ప్రముఖ అంబేద్కర్ నగర్ ఆదర్శ్ కుమార్ నల్లపేటతో పాటు కట్టకింద ఉపబస్తీలు సంబంధించిన స్వయం సేవకులు పాల్గొన్నారు.

ధనియానిచెరువులో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించాలి

విశాలాంధ్ర - నంబులపూలకుంట: మండల పరిధిలోని ధనియాని చెరువు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలన్న డిమాండ్ గ్రామస్థుల నుండి జోరుగా వినిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న ట్యాంకు 1975 లో నిర్మించింది కావడంతో చీలికలు ఏర్పడి నీరు వృధాగా పోతున్నాయి. అంతేకాకుండా ట్యాంక్ మొత్తం పాచి పట్టి వుంది. జనాభా పెరుగుతున్న కొద్దీ తాగునీటి అవసరాలు కూడా పెరిగి, ప్రస్తుతం ఉన్న నీటి వనరులు సరిగా పడటం లేదు. వేసవి కాలంలో నీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతుండటంతో, ప్రజలు దూరప్రాంతాల నుండి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. గడిచిన వేసవిలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో కొత్త బోర్ వేసి ప్రజల దాహార్తి తీర్చినట్లు స్థానికులు తెలిపారు. ఈ ట్యాంక్ నిర్మాణం జరిగినప్పుడు గ్రామంలో 80 కుటుంబాలు ఉండేవని,ప్రస్తుతం 300 కుటుంబాలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. జనాభా పెరిగినందున నీరు సరిపోవడం లేదని, గ్రామస్థులు పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సర్వే నిర్వహిస్తున్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మునివేలు అన్నారు. శుక్రవారం మండలంలోని నేమకల్లు గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో భూముల రీ సర్వేపై అవగాహన ప్రదర్శన, స్థానికులతో కలిసి ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. రీ సర్వే పనులను నిర్ణిత వ్యవధిలో పూర్తి చేయాలని తహసీల్దార్ మునివేలు పేర్కొన్నారు. నేమకల్లు గ్రామంలో గ్రామ ప్రజలతో కలిసి రిసర్వ్ ప్రారంభం ర్యాలీలు చేశారు. గ్రామ సచివాలయంలో రి సర్వే పై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే యర్ రవితేజ, రిసర్వ్ డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత్ నాయక్, వీఆర్వో నరసింహులు, సర్పంచ్ పరమేశ్వర, టిడిపి నాయకులు గాలి బసప్ప, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 7లో తల్లి బిడ్డ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంషాద్ బేగం శుక్రవారం ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసవ సెక్టార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ ఎస్.సాజిదాబేగం హాజరై మాట్లాడుతూ పోషణ మాసోత్సవాలలో భాగంగా కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్‌లో పురుషులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. గర్భిణీలు చిన్నారులకు సమయానికి సరైన పోషకాహారం శుభ్రత వంటి అలవాటు కుటుంబంలో ప్రోత్సహించడం కోసం తండ్రులు తమ బిడ్డలను సంరక్షించే లా ఆహారాన్ని తినిపించేలా ప్రోత్సహించాలి పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ఎత్తు, బరువులు ఎలా గుర్తించాలి, సీఎం ఏఎం కమ్యూనిటీ ఆధారిత తీవ్రమైన పోషకాహార లోపం నిర్వహణ ఆరోగ్యం పోషకాహార విద్య, సరైన తల్లిపాల పద్ధతులను ప్రోత్సహించడం మద్దతు పరిశుభ్రత పద్ధతులు, ఎంఏఎం పిల్లలకు ఆకలి పరీక్ష ద్వారా గుర్తించడానికి ఉపయోగించే ఒక నిర్ధారణ పద్ధతి టీహెచ్ఆర్ బాలామృతంతో నిర్వహించబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ శంషాద్ బేగం కోఆర్డినేటర్ పల్లవి, అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

రత్నగిరిలో పోషణ మహోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల : మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో శుక్రవారం జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సూపర్వైజర్ లీలావతి సమక్షంలో పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన ఆహారం, ఆరోగ్యం పట్ల సలహాలు సూచనలు అందించాలని కార్యకర్తలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రధానమంత్రి మాతృ వందనం యోజన పథకం ద్వారా గర్భవతుల వివరాలను సంబంధిత అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకొన్న వారికి మొదటి కాన్పుకు మొత్తం5 వేలు, రెండవ కాన్పు ఆడబిడ్డ అయితే రూ. 6000 నగదును చెల్లిస్తారని.. ఈ విషయాన్ని గర్భవతులకు కార్యకర్తలు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రమాదేవి, ఇందిరమ్మ శివలింగమ్మ, రాజమ్మ బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

కనుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో అమ్మవారు భక్తులకు విశేషాలంకరణలో దర్శనమిచ్చారు. 10వ రోజు శ్రీనివాస నగర్ లోగల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారు విశ్వరూప దర్శనం అలంకరణలో దర్శనమిచ్చారు. అదేవిధంగా తొగట వీధిలోని శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ చౌడేశ్వరి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. తదుపరి పట్టణములోని అనంతరం కెపిటి వీధిలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు విజయలక్ష్మి దేవి అలంకరణ లో దర్శనమిచ్చారు. పట్టణంలోని మార్కెట్ వీధిలో గల భద్రావతి భావన రుషింద్రుల స్వామి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి భద్రావతి దేవి అలంకరణ అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణంలోని యాదవ వీధిలో గల గాయత్రీ దేవి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకారణములో దర్శనమిచ్చారు. భక్తాదులతో ఆలయాలు మారుమోగాయి.

రైతులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలో వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ రైతుల పనిముట్లపై తగ్గింపు గురించి మండల స్థాయి రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏర్పాటుచేసిన, జీఎస్టీ సూపర్ సేవింగ్స్,మీద రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ12 శాతంనుండి5 శాతం, తగ్గింపు వలన రైతుల జీవన ప్రమాణాలు మెరుగు ఆదాయం రెట్టింపు అవుతుందని తెలియజేశారు. ట్రాక్టర్లు పై గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు 5 శాతం తగ్గించడం జరిగింది, అలాగేడ్రిప్ ఇరిగేషన్ స్ప్రింగ్ క్లర్లు గతంలో12 శాతం దానిని 5 శాతం తగ్గించారు, వ్యవసాయ యంత్రాలు, ప్రతి రైతుకు కావలసిన వ్యవసాయ పనిముట్ల పైన జీఎస్టీ తగ్గించారు. డ్రోన్లు, ఎరువుల ముడి సరుకు, ఐదు శాతానికి తగ్గించారు. ఇలా జీఎస్టీ 2.0లో ఇలా కొత్త జీఎస్టీ వల్ల రైతుకు హెక్టారుకు 1800 ప్రయోజనం చేకూరుతుందని తెలియజేశారు..

వాసవి మాతకు వసంత మహోత్సవం

విశాలాంధ్ర-యాడికి : యాడికి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి దసరా శరవన్న నవరాత్రుల 11వ రోజు శుక్రవారం వసంతోత్సవాలు నిర్వహించారు. శ్రీ నాగలింగేశ్వర స్వామి మెరిగిరి బావి శివాలయం వరకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆటపాటలతో అల్పాహారం స్వీకరించి వసంతాలు రంగులు చల్లుకుంటూ యాడికి పురవీధుల్లో ఖడ్గమాలలు చెప్పుకుంటూ అమ్మవారికి నారీ కేల తాంబూలాలు స్వీకరిస్తూ అమ్మవారి శాలకు చేరుకున్నారు. అనంతరం విందు భోజనాలు ఏర్పాటు సాయంత్రం పవళింపు సేవ డోలోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం పాల్గొన్నారు.

ఘనంగా దసరా ఉత్సవాలు..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రమైన గుడిబండతో పాటు వివిధ గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. గుడిబండ లో వెలసిన శ్రీ తుమ్మల మారెమ్మ దేవి. శ్రీ భోజుబండేశ్వర స్వామి. శ్రీ లక్ష్మీదేవి ఆలయాల్లో గ్రామదేవతలను అలాగే నాచేపల్లి గ్రామంలో కరియమ్మ దేవి, మారమ్మ దేవి, దేవతలను వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడం తోపాటు దేవత విగ్రహాలను ఊరేగించారు.ఈ సందర్భంగా భక్తాలు .గ్రామ పెద్దలు యువతి.యువకులు మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ పురవీధుల గుండా ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. దీంతో పాటు శంకరగల్లు. రాళ్లపల్లి, మదిగుబ్బ, జంబుల బండ. హిరేతుల్పి బాలదిమ్మనపల్లి. మొరుబాగల్. మందల పల్లి. కొంకొల్లు. కేకే పాల్యం. కురుబరపల్లి. తిమ్మాలాపురం. మోపురుగుండు. సింగేపల్లి. దేవరహట్టి. పి.సి.గిరి.గ్రామాల్లో వెలసిన గ్రామ దేవతలైన దుర్గమాంబ. మారెమ్మ కరియమ్మ, ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామి, పాత లింగేశ్వర స్వామి. మొదలైన దేవాలయాల్లో ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.